# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేదీ: 10-06-2016**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను లాభాల బాటలో నడిపించడానికి అనుసరించాల్సిన వ్యూహం విషయంలో సుదీర్ఘంగా చర్చించేందుకు రెండు మూడు రోజుల్లో ఒక సమావేశం ఏర్పాటు చేయమని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు రవాణా శాఖ మంత్రి పి. మహేందర్ రెడ్డి, చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ జి.వి.రమణారావులను ఆదేశించారు. ఈ సమావేశానికి ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నుంచి డిపో మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యేలా చూడమని ముఖ్యమంత్రి అన్నారు.

సమావేశానికి హాజరయ్యే ప్రతి డిపో మేనేజర్ తన డిపోకు సంబంధించిన పూర్తి వివరాలను అంటె సంబంధిత డిపోలో ఎన్ని బస్సులున్నాయి? అందులో కొత్తవి ఎన్ని? పాతవి ఎన్ని? ఆ డిపో లాభాల్లో నడుస్తుందా? నష్టాల్లో నడుస్తుందా? లాంటి వివరాలతో ఒక నివేదిక తయారు చేసి సమావేశానికి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పాత బస్సుల వివరాలలో అవి కొని ఎన్ని సంవత్సరాలయింది, వాటి ప్రస్తుత పరిస్థితి ఏంటి లాంటివి కూడా ఉండాలన్నారు. అన్ని డిపోల నుండి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి ముందస్తుగా ఆ వివరాలు తనకు అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**సిపిఆర్ఓ టు సిఎం**